



# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 20-09-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 07 పేజీలు : 10 వెల : 1 రూపాయి

## 'వికసిత్ భారత్' వైపు ప్రయాణం ప్రారంభం : మోదీ



న్యూఢిల్లీ: కొత్త పార్లమెంటు భవనంలో కొత్త భవిష్యత్తును ఈరోజు మనం ప్రారంభించనున్నామని, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో కొత్త భవంతిలోకి అడుగు పెడుతున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటు కొత్త భవనంలోకి అడుగుపెట్టడానికి సెంట్రల్ హాలులో మంగళవారం ఎంపీలంతా సమావేశమయ్యాయి. ఉభయసభల సభ్యులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. గత 71 సంవత్సరాల్లో పలు ప్రభుత్వాలు అనేక కీలక నిర్ణయాలను ఇక్కడే తీసుకున్నాయని ఆయన గుర్తుచేసుకున్నారు. పార్లమెంటు సభ్యులకు, దేశ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో 1952 నుంచి 41 మంది ప్రభుత్వాధినేతలు ప్రసంగించారని, 86 సార్లు రాష్ట్రపతుల ప్రసంగాలు జరిగాయని, సుమారు 4,000 చట్టాలు ఇక్కడే చేశారని మోదీ అన్నారు. ట్రిపుల్ తలాఖ్,

తరువాయి 2లో..

### కష్టాలు తెలిసిన

# ప్రభుత్వం మనది

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



నంద్యాల/డోన్: రాయలసీమ నీటి కష్టాలు నాకు తెలుసు కాబట్టే సాగునీరు, తాగు నీరు అందించే చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నీటి విలువ, సీమ కష్టాలు తెలిసిన ప్రభుత్వం మనది అని అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదని ప్రజలకు గుర్తు చేశారు సీఎం జగన్. కాగా, ముఖ్యమంత్రి జగన్ డోన్ సభలో మాట్లాడుతూ.. 'చంద్రబాబు నమ్మకం.. చంద్రబాబు ఉద్దేశ్యం రాష్ట్రాన్ని దోచుకోవడం. దోచుకున్నది వీళ్లతో పంచుకోవడం. అలా పంచుకుంటే ప్రశ్నిస్తా.. ప్రశ్నిస్తా అన్నవాడు ప్రశ్నించే ప్రసక్తే ఉండదు. ఇవన్నీ ఈనాడు రాయదు.. చూపించదు. ఒక చంద్రబాబు కోసం ఢంకా భజాయిస్తుంది. ఒక టీవీ5 చంద్రబాబు ఎంత దారుణంగా పాలన చేసి బ్రహ్మాండంగా చేసిందని చెబుతుంది. ఇలా దుర్మార్గమైన ఆలోచనతో చేసిందే చంద్రబాబు పాలనంతా. టీడీపీ హయంలో జరిగిదంతా.. దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం. దోచుకోవడం గ్రామస్థాయిలో? జన్మభూమి కమిటీలో ప్రారంభమైతే.. చివరకు దత్తపుత్రుడి షేరింగ్‌తో ఎండ్ అవుతుంది'

సీమ కష్టాలు మీ

తరువాయి 2లో..

# చంద్రబాబు పై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

**- ఏపీలో రాజారెడ్డి రాజ్యాంగం వద్దు.. అంబేద్కర్ రాజ్యాంగం కావాలి**

**- చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్లమెంటు ఆవరణలో టిడిపి నాయకుల ఆందోళన**




న్యూఢిల్లీ (విజయభాను న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వాన పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట టిడిపి నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. వియ్ వాంట్ జస్టిస్, సేవ్ ఆంధ్రప్రదేశ్ – సేవ్ డెమోక్రసీ, చంద్రబాబుపై తప్పుడు కేసులు ఎత్తివేయాలంటూ నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, చంద్రబాబునాయుడును బేషరతుగా విడుదల చేయాలని, అంబేద్కర్ రాజ్యాంగం కావాలి, రాజారెడ్డి రాజ్యాంగం వద్దని, ఎపిలో గూండాల రాజ్యం నశించాలని, అక్రమ నిర్బంధాలను ఆపాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ నిరసన ప్రదర్శనలో తెలుగుదేశం పార్టీ ప్రస్తుత ఎంపిలు గల్లా జయదేవ్, కేశినేని నాని, కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు కిమిడి కళావెంకట్రావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, మాజీ ఎంపిలు నిమ్మల కిష్టప్ప, బికె పార్థసారథి, కొనకళ్ల నారాయణ, కాల్వ శ్రీనివాసులు, మురళీమోహన్, కంభంపాటి రామ్మోహన్ రావు, విశాఖపట్నానికి చెందిన సీనియర్ నేత భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు




అమరావతి: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు లో వాదనలు ముగిశాయి. మంగళవారం మధ్యాహ్నం 12గంటల నుంచి దాదాపు ఐదు గంటల పాటు వాదనలు హెూరాహెూరీగా కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఉన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసులో ఇరు పక్షాల తరఫున మొత్తం ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా కొనసాగిన వాదనల్లో పలు కీలక అంశాలను న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్

తరువాయి 2లో..

## చిన్నశేష వాహనంపై విహరించిన మలయప్పస్వామి



తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చిన్నశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత

తరువాయి 2లో..

## జైల్లో చంద్రబాబు భద్రతకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిది

విజయనగరం: తెదేపా అధినేత చంద్రబాబుకు జైల్లో కల్పించే భద్రతపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏదైనా లోపం జరిగితే దానికి తాము పూర్తి బాధ్యత వహిస్తామని చెప్పారు. విజయనగరంలో బొత్స మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కాదని.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రమేయం లేదని చంద్రబాబు నిరూపించుకోవాలన్నారు. మరోవైపు మహిళా బిల్లుపై బొత్స స్పందించారు. కేంద్రం ప్రతిపాదించిన ఆ బిల్లుకు తమ ప్రభుత్వం పూర్తిగా మద్దతిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం స్థానాలు కేటాయించిన ఘనత తమదని చెప్పారు.

# జగన్ మళ్లీ సీఎం కావాలి

**- రాష్ట్ర ప్రజలు సంతోషాలతో ఉండాలి - చంద్రబాబు తప్పు చేశాడు కాబట్టే శిక్ష అనుభవిస్తున్నాడు**

**- బాబు బెయిల్ పై న్యాయస్థానాలే నిర్ణయం తీసుకుంటాయి**

**- ఉత్తర వైకాపా గణనాథున్ని దర్శించుకున్న మంత్రి గుడివాడ**



సీతమ్మధార (విజయభాను న్యూస్): వై ఎస్ జగన్మోహన్ రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని శ్రీ విజయ గణపతిని కోరుకున్నట్టు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. స్థానిక సీతమ్మధారలో వైసిపి ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జ్, నెడ్క్యాప్ చైర్మన్ కే.కే రాజు ఆహ్వానం మేరకు శ్రీ విజయ గణపతిని మంత్రి అమర్నాథ్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలని వివిధ రాష్ట్రాలు, దేశాలలో పూజలు నిర్వహించడం, ఆందోళన చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చంద్రబాబు దేశం కోసం, ప్రజల కోసం త్యాగాలు చేయలేదని, రాష్ట్ర ఖజానాలోని 371 కోట్ల రూపాయలను కొట్టేసిన దొంగ అని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు బాబు నైజం అర్థమైంది కాబట్టే ఇక్కడ ఆందోళన చేయడం లేదని ఆయన అన్నారు. ఇన్నాళ్లు తప్పులు చేసి తప్పించుకున్న చంద్రబాబు, ఇక చట్టం నుంచి తప్పించుకోలేడని, లోకేష్ ఢిల్లీ, అమెరికా వెళ్లి ఆందోళన చేసినా, చంద్రబాబు చట్టం నుంచి తప్పించుకోలేడని, తప్పు చేశాడు కాబట్టే, న్యాయస్థానాలు ఆయనను జైలుకు పంపించాయని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఇక చంద్రబాబుకు బెయిల్ ఇచ్చే విషయంలో న్యాయస్థానాలు నిర్ణయం తీసుకుంటాయని అమర్నాథ్ అన్నారు.శ్ర.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ 14వ వార్డు కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు, అమర్ స్కూల్ యజమాని అమర్,కిరణ్ రాజు,ఆళ్ల శివ గణేష్,నీలి రవి,అంబటి శైలేష్,రాజాం రాజు,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు సాడి పద్మరెడ్డి ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, వి. ప్రసాద్,మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్,జేసీఏస్ మండల ఇంచార్జ్ అమర్ రెడ్డి, వసంతల అప్పారావు, వార్డు ప్రెసిడెంట్ రత్నాకర్,డైరెక్టర్ పైడి శ్రీను, పాండవ శ్రీను,సీనియర్ నాయకులు,మహిళలు కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రేపు విమ్స్‌లో వైద్యుల పోస్టులకు ఇంటర్వ్యూలు

ఆరిలోవ (విజయభాను న్యూస్): విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(విమ్స్) ఆసుపత్రిలో ఈ నెల 21న ఖాళీగా ఉన్న 43 సూపర్ స్పెషలిస్టు, జనరల్ స్పెషలిస్టు వైద్యుల పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సూపర్ స్పెషలిస్టు వైద్యులకు నెలకు రూ.లక్ష 60వేలు, జనరల్ వైద్యులకు రూ.92వేలు జీతం అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వైద్యులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించాలని కోరారు. ఇంటర్వ్యూలు గురువారం ఉదయం 9గంటల నుంచి రెండు గంటల వరకూ విమ్స్ ఆసుపత్రి పరిపాలన భవనంలో ఏపి మెడికల్ బోర్డు మంగళగిరి అధికారుల పర్యవేక్షణలో జరుగును. అభ్యర్థులంతా ఒరిజనల్ సర్టిఫికేట్లుతో హాజరు కావాలన్నారు.

ఈ మంచి అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారంతా వినియోగించుకోవాలని విమ్స్ డైరెక్టర్ రాంబాబు కోరారు,

## ఆర్థిక భరోసా కల్పించేందుకే వైఎస్ఆర్ పెన్షన్

### కో-జడ్పిటిసి నర్మాల కుమార్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని కో జడ్పిటిసి నర్మాల కుమార్ అన్నారు . మంగళవారం దోసూరు గ్రామ సచివాలయంలో కొత్తగా మంజూరైన పెన్సన్ లను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మాల సుజాత , వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గండిరాజు సచివాలయ కన్వీనర్ గొర్లె ప్రసన్నకుమార్ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## వినాయకుని పూజలో పాలుగున్న వైసీపీ సి ఈ సి సభ్యులు పైలా



పరవాడ :-పరవాడ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా పలు ఉత్సవ కమిటీ లు ఆహ్వానం మేరకు వినాయకుని మండపాలు వద్ద కు వెళ్లి గణపతి పూజ లో పాల్గొని వినాయకుడిని దర్శించుకున్న రాష్ట్ర సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు , అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశిశులు, తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారావు, పైల హరీష్ (పెద్దింటి ), పైల టీవీ అప్పారావు,కంచీపాటి భాస్కర్, వర్రీ హరి, పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహ ప్రతిష్ట చేసిన సర్పంచ్ అప్పారావు దంపతులు

### అప్పారావుఅరుణ దంపతులచే ప్రత్యేక పూజలు



పరవాడ:- పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామ పంచాయతీ సారధ్యంలో ఘనంగా వినాయకుని విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెన్నెల పాలెం సర్పంచ్ వెన్నెల ఇంజనీర్ అప్పారావు, అరుణకుమారి దంపతులు హాజరై అతిథులు చేతుల మీదుగా ప్రతిష్టించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ వెన్నెల అప్పారావు ఎంపీటీసీ అరుణ కుమారి చే ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 82.60 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డుకి శంకుస్థాపన

### పరవాడ ఎంపీడీవో హేమ సుందర్ రావు



పరవాడ:-నేడు ఉదయం 9:00 గంటలకు పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీలో గల వాడచీపురుపల్లి నుండి విస్సన్నపేట వరుకు 82.60 లక్షల రూపాయలు పంచాయితీరాజ్ ప్రాజెక్ట్స్ నిధులతో నిర్మించనున్న సి.సి రోడ్ శంఖుస్థాపన జరుగుతుందని ఎంపీడీవో హేమ సుందర్ రావు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ , పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు విచ్చేసి వారి చేతుల మీదుగా శంఖుస్థాపన చేయడం జరుగుతుంది అన్నారు. కావున మండలం లో గల వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, మండల స్థాయి అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..

## నిరుపేదకు అండగాగొన్న రమాదేవి

### నిత్యవసర సరుకులు పదివేల రూపాయలు ఆర్థిక సాయం



పరవాడ :- జీవీఎంసీ 85 వార్డు గొన్నవానిపాలెం చెందిన గీత కార్మికుడు కుందిరి రామనాయుడు పట్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు గొన్న రమాదేవి మానవత్వం చాటుకున్నారు.. ఆయన గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంగళవారం గొన్న రమాదేవి ఆ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని నిత్యవసర సరుకులు మరియు 10 వేల రూపాయలు జనసేన పార్టీ తరఫున ఆయనకు అందజేసి నిరుపేద పట్ల మానవత్వం చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో గొన్న హర్షవర్ధన్, రేవతి,పార్వతి సౌమ్య, పిల్లా రవణమ్మ,పెద్దిరెడ్డి లక్ష్మి, నాని, తదితరులు పాల్గొన్నారు


### అసౌకర్యం, అవసరం ఉన్న పోలింగ్ కేంద్రాలు చెప్పాలి

#### ఇన్ చార్జ్ జిల్లా కలెక్టర్ ఎం. నవీన్

శ్రీకాకుళం, : అసౌకర్యంగా ఉండి అవసరం ఉన్న పోలింగ్ కేంద్రాలను మార్చాలని జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ ఎం. నవీన్ తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ తో పాటు ఓట్ల తొలగింపులు, చేర్పులపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 22వ తేదీ నుండి రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు కొండ ప్రాంతంలో ఉన్నందు వలన ఓటర్లకు అసౌకర్యంగా ఉందని చెప్పగా పోలింగు కేంద్రాన్ని మార్చాలంటే ప్రభుత్వ భవనం తప్పనిసరిగా ఉండాలని ఆయన చెప్పారు. జడ్పీ సీఈవో వెంకటరామన్ మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రాలు గూర్చి వివరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ శ్యామలాపురం పోలింగు కేంద్రం ఓటర్లకు సౌకర్యంగా ఉన్నది లేనిది తెలియజేయాలని తహసీల్దార్ ను ఆయన ఆదేశించారు.

## నారా చంద్రబాబు మీద పెట్టిన అక్రమ కేసు కోర్టు కొట్టివేయాలి

### వెంకటేశ్వర స్వామి ఆలయం లో పుజాలు చేసిన టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వీఎంసీ 33 వ వార్డులో ఉన్న బలిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి ఆదేశాల మేరకు లివిశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు 33 వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జ్, టిడిపి రాష్ట్ర బీసీ గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు తిరుమల దేవి చక్రవర్తిలి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు పై బనాయించిన అక్రమ కేసులు త్వరగా కొట్టివేయాలని, 33 వ వార్డు టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి బాబు గోత్రనామమైన పునుగునోళ్ల గోత్రముతోలి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి అభిషేకం చేయించి, భగవంతుడు పెద్దాయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్నివ్వాలని 101 కొబ్బరికాయలు కొట్టినాములి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్స్, బూత్ బి ఎల్ వో లు, గందా సత్య, సింగంపల్లి మాధవి, పొట్నూరు మీనాక్షి, ఎల్ దుర్గా, జీ రాణి , సిహెచ్ వెన్నెల , పావని, పి గౌరి, ఎం స్వాతి, పి లక్ష్మి, గంగా, రజిని, యశోద, ఈశ్వరమ్మ , భారతీ,సల్మా,నరశియమ్మ, పి ధన, పి పైడితల్లమ్మ, సబీనా బేగం, సిహెచ్ రామలక్ష్మి,సిహెచ్ పల్లవి,సిహెచ్ వెంకటలక్ష్మి,పి మంగరత్నం, ఈ పరమేశ్వరి, బుజ్జి , ఉప్పు లక్ష్మి , చిన్ని ఇందిరా, భరత్ కుమార్, బబ్బులు, నాగేశ్వరరావు, హర్ష, వినోద్, సిహెచ్ ప్రశాంత్, జ్ఞాన ప్రకాష్ , పి వెంకట అప్పారావు, ఎస్ శంకర్రావు, పి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### నీటి విలువ, సీమ కష్టాలు తెలిసిన

# ప్రభుత్వం మనది

బిడ్డకు తెలుసు..

రాయలసీమ నీటి కష్టాలు నాకు తెలుసు. కరువు జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నాం. కర్నూలు, నంద్యాల జిల్లాలకు మెట్ల ప్రాంతాలకు సాగు నీరు అందుతుంది. లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా 77 చెరువులకు నీరు అందుతుంది. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి చెరవులకు నీటి కేటాయింపు జరిగింది. గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదు. ఎన్నికలకు 4 నెలలకు ముందు చంద్రబాబు జీవోలు, శంకుస్థాపనలు చేశారు. ప్రాజెక్ట్ కోసం భూమిని కూడా కొనుగోలు చేయలేదు. కేవలం టెంకాయలు కొట్టడానికి ఏదో నామ మాత్రంగా 8 ఎకరాలు కొనుగోలు చేశారు.

అధికారంలోకి రాగానే ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాం..

నా సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశాను. అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తీర్చేందుకు చర్యలు తీసుకున్నాను. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. హంద్రీనీవాను దివంగత మహానేత వైఎస్సార్ పూర్తి చేశారు. ఆ మహానేత బిడ్డ హయాంలో ప్రజలకు మంచి జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్ట్‌ల పూర్తికి చర్యలు తీసుకున్నాం. రూ. 253 కోట్లతో ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాం. డోన్, పత్తికొండ నియోజకవర్గాలకు మంచి జరుగుతుంది. గత ప్రభుత్వం ప్రాజెక్ట్‌లను పట్టించుకోని పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ లిఫ్ట్ పనులు చేపట్టాం. వెలుగొండ ప్రాజెక్ట్‌ను వడివడిగా పూర్తి చేస్తున్నాం. రెండో టన్నెల్ పూర్తి చేసి అక్టోబర్‌లో ప్రారంభిస్తున్నాం. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నది మన ప్రభుత్వం.

మీ బిడ్డ ప్రభుత్వంలో తేడాను గమనించండి..

గతంలో ఇదే బడ్జెట్. అప్పటి కంటే ఇప్పుడు అప్పులు తక్కువ చేశాం. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించండి. అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి రూ.2లక్షల35వేల కోట్లు జమ చేశాం. గత ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయింది?. మా ఊరిలో స్కూళ్లను, ఆసుపత్రులను గమనించండి. వైద్య, విద్య, సంక్షేమంలో మన ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. దొంగల ముఠా అబద్దాలు, మోసాలను ప్రజలు నమ్మవద్దు. ఈ ముఠా రానున్న కాలంలో మరిన్ని అబద్దాలను వడ్డిస్తుంది. మన ప్రభుత్వంలో మంచి జరిగిందా లేదా అన్నది ఆలోచించండి. మీ ఇంట్లో మంచి జరిగిందనుకుంటే మీ బిడ్డను ఆశీర్వదించండి.

## చిన్నశేష వాహనంపై విహరించిన మలయప్పస్వామి

మలయప్ప స్వామి విహరించారు. వాహన సేవను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. చిన్నశేష వాహనం పైనుంచి స్వామి వారు భక్తులకు అభయ ప్రదానం చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న సీఎం జగన్

తిరుమల శ్రీవారిని సీఎం జగన్ దర్శించుకున్నారు. ఇస్తికఫాల్ మర్యాదతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు.. ఆ తర్వాత దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు

17ఏ, అసలు ఈ కేసులో అవకతవకలు జరిగాయా? లేదా? డబ్బులు పోయాయని ఒకవైపు సీఐడీ ఆరోపిస్తున్నప్పటికీ.. అసలు ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో ఆధారాలు చూపకపోవడం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఇప్పటికీ తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను కోర్టుకు వివరించారు. ఎన్నికల వేళ కావాలనే కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పన అని, ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరఫు న్యాయవాదులు హరీశ్ సాల్వే, సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు. మరోవైపు, అటు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు ప్రధానంగా షెల్ కంపెనీల ద్వారా నగదు వెళ్లిందని.. ఆ డబ్బంతా ఎక్కడికి వెళ్లిందో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాల్సి ఉందని బెంచ్ ముందు వాదనలు వినిపించారు. ఈ దశలో కోర్టులు కలుగజేసుకోరాదన్నారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఎ వర్తించదని వాదించారు. కార్పొరేషన్ సంబంధించి న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. వాళ్లను సైతం చేర్చుకొనేందుకు మరో వారం రోజులు గడువు ఇవ్వాలని కోరారు. అన్ని వాదనలు ఈరోజే పూర్తిచేయాలని ఒక దశలో బెంచ్ అనడంతో కౌంటర్ వాదనలు ఈరోజే వినిపించడంతో ఇరువైపుల వాదనలు ముగిశాయి. దీంతో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

ఏసీబీ కోర్టులో పిటిషన్లపై విచారణ 21కి వాయిదా

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో తీర్పు రిజర్వులో ఉన్నందున అటు ఏసీబీ న్యాయస్థానంలో సీఐడీ దాఖలు చేసిన చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. చంద్రబాబు బెయిల్, మధ్యంతర బెయిల్ పిటిషన్లపైనా విచారణ వాయిదా పడింది. పిటిషన్లపై విచారణను ఈ నెల 21కు ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ దృష్ట్యా విచారణ వాయిదా పడింది.

## 'వికసిత్ భారత్' వైపు ప్రయాణం ప్రారంభం :

ట్రాన్స్‌జెండర్స్ చట్టాలు ఈ పార్లమెంటులోనే ఆమోదం పొందాయన్నారు. 370వ అధికరణ రద్దు ఇక్కడే చేటుచేసుకుందని తెలిపారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. భారతదేశ అభివృద్ధి లక్ష్యంగా, ఆ లక్ష్య సాధన దిశగా దృఢ సంకల్పంతో కొత్త పార్లమెంటు భవనంలోకి వెళ్తున్నామని అన్నారు. ఇండియా నూతన శక్తితో, నూతన సంకల్పంతో కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం సకాలంలో సరైన నిర్ణయాలు మనం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నాలెడ్జ్, ఇన్నొవేషన్‌లపై మనమంతా దృష్టిసారించాలని చెప్పారు. చంద్రయాన్-3 విజయం తర్వాత యువత శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల మరింత మక్కువతో ఉన్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని మనం జారవిడుచుకోరాదని ప్రధాని సూచించారు.

## యలమంచిలిలోనే గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేయాలి

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వికలాంగుల పరికరాల , కుత్రిమ అవయవాల గుర్తింపు శిబిరాలు యలమంచిలిలోనే గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేయాలని శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేరుగు.నూకరాజు అన్నారు . మంగళవారం పూడిమడకలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లిలో జరగబోవు వికలాంగుల పరికరాల , కుత్రిమ అవయవాల గుర్తింపు శిబిరాల ఏర్పాటు విషయంలో ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేస్తే వికలాంగ సోదర, సోదరీమణులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉంటారు . ఎలమంచిలి నియోజకవర్గానికి సంబంధించి మొత్తం యలమంచిలిలోనే గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేస్తే బాగుండేది . అలా కాకుండా అనకాపల్లిలో 26 సెప్టెంబర్ 2023న గుర్తింపు శిబిరం ఏర్పాటు చేశారు . ఇక్కడ అచ్యుతాపురం నుంచి వికలాంగులు అనకాపల్లి వెళ్లాలంటే ఎంతో శ్రమ పడాలి. నిస్సహాయులైన వికలాంగుల విషయాన్ని అధికారులు గ్రహించకుండా, షెడ్యూల్ విడుదల చేయడం , వికలాంగులు అంటే ఎంత నిర్లక్ష్యం ఉందనేది అర్థమవుతుంది . కావున ఇప్పటికైనా అధికారులు , అధికార పార్టీ నాయకులు ఈ గుర్తింపు శిబిరాల ఏర్పాటు చేస్తున్నటువంటి ఎంపీ స్పందించి మానవతా దృక్పథంతో పునరాలోచన చేసి, ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గంలోనే గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మేరుగు సన్యాసిరావ్, పుక్కల మంగరాజు, యజ్జల రాజారావు తదితరులు పాల్గొన్నారు .

# బాబు కి అండగా మేము సైతం

## ఎమ్మెల్యే వెలగపూడి సతీమణి సుజన




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సతీమణి వెలగపూడి సుజన అధ్వర్యంలో తెలుగు మహిళలు శ్రీ కరక చెట్టు పోలమాంబా అమ్మవారి ఆలయంలో అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చంద్రబాబు తో మేము సైతం అనే నినాదాలు చేశారు. అనంతరం పొలమంబ ఆలయం నుండి విశాఖ కంటి హాస్పిటల్, ఉషోదయ జంక్షన్ , ఎంవిపి జంక్షన్ మీదుగా ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు చేసుకుని , దీక్షకు కూర్చున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కి సంఘీభావం తెలిపారు,

ఈ సందర్భంగా సుజన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో అనేక ఐటీ కంపెనీలు తెచ్చి ఎంతో మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారని ఆమె అన్నారు. ఈ జగన్ ప్రభుత్వం చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి జైలుకి పంపించారు, అయన కడిగిన ముత్యంలా బయటకి వస్తారని మేము అంత మనస్పూర్తిగా కోరుకంటున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొడే పట్టాభిరామ్ సతీమణి చోడే పద్మజ, లక్ష్మి, శ్రీ లక్ష్మి, హేమ, గిరిజ, శ్రీదేవి, మాధవి లత, దేవి, దీప్తి , అమ్మాజి, భవిత తదితరులు పాల్గొన్నారు

# విశాఖ హై స్కూల్, రాగోలు గవర్నమెంట్ హైస్కూలల్లో టూరిజం యువక్లబ్ ప్రారంభం

**జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు**

శ్రీకాకుళం, సెప్టెంబర్ 19:- జిల్లాలో పర్యాటక ప్రదేశాలకు బహుళ ప్రచారాన్ని కల్పించి తద్వారా పర్యాటక ప్రదేశాన్ని తీసు కొచ్చేందుకు మరియు పిల్లలు యొక్క నైపుణ్యం, పరిశుభ్రత, వివిధ కార్యక్రమాలు చేయుటకు యువ పర్యాటక క్లబ్ లు దోహద పడతాయని జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు అన్నారు. మంగళవారం స్థానిక విశాఖ హై స్కూల్, రాగోలు గవర్నమెంట్ హైస్కూలల్లో యువక్లబ్ ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, పర్యాటకశాఖ కమిషనర్ ఆదేశాలననుసరించి ఈ యువ క్లబ్బులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ముందుగా ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్థాలు పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని తదితర అంశాలపై పిల్లలకు వివరించారు. ప్రతి ఒక్కరు మన పండగలు, జాతరలు, కళారుపాల పై ప్రస్తుతం యువతకు, భావితరాల వారికి తెలియజేయాలంటే నేటి యువత వాటిపై డాక్యూమెంట్ తీసి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. యువ క్లబ్బుల వలన విద్యార్థులకు నైపుణ్యం పెంపొందు తుందన్నారు. యువ క్లబ్ ల ఆవశ్యకత వివరించారు. జిల్లాలో ఉన్న పలు పర్యాటక ప్రాంతాల ప్రముఖ్యత వివరించారు.

ఈ కార్యక్రమానికి కూన మురళీ కృష్ణ, జి నిర్మల, వి జగన్నాథ మూర్తి, కె వేణుగోపాల్, ఉపాధ్యాయలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాసుపల్లి కి ఘన సన్మానం



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యి ముచ్చటగా మూడు సంవత్సరాలు పూర్తిచేసుకుని నాలుగువ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సాలువాతో సన్మానించి గజమాలతో సత్కరించి, తదుపరి ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేయించి, కార్యకర్తలు అందరకు స్వీట్లు పంచిపెట్టి అనంతరం వృద్ధులకు పేద మహిళలకు చీరలు పంచిపెట్టడం జరిగింది. కార్యక్రమమును ఉద్దేశించి కనకారెడ్డి మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ నియోజకవర్గం లో హైట్రిక్ ఎమ్మెల్యేగా చూడాలని కోరుకుంటూ అలాగే నియోజకవర్గంలో ఉన్న ప్రతి నాయకుడు కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించుకొని మన ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బహుమతిగా ఇవ్వాలని కనకారెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు సీనియర్ నాయకులు, జి మూర్తి (207) కన్వీనర్, రంగాల రవికుమార్ (209) కన్వీనర్, షిమ్మ పుష్ప (205) కన్వీనర్, మల్ల రమాదేవి (206) కన్వీనర్, మరియు మల్లా వెంకట విజయ్, కే గంగాధర్, గండి బోయిన రమణ, పి రాంబాబు, పి రమణమ్మ, పి వినోద్, ఏ సంతోష్ కుమార్ రెడ్డి, నగేష్,రాము, గృహ సార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీఎం జగన్





తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుమల తిరుపతి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు 2023 లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీవారి ఆలయం చేరుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, టిటిడి ఈఓ ఏ.వి ధర్మా రెడ్డి స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనం అనంతరం రంగనాయక మండపం నందు ముఖ్యమంత్రి కి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి వేదపండితులు ఆశీర్వచనం చేసారు.

# 3వ వార్డు టి డి పి ఆధ్వర్యంలో సముద్ర తీరంలో నల్ల చొక్కాలు ధరించి నిరసన



భీమునిపట్నం : విజయబాను న్యూస్ : అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఉండే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు ఇచ్చినందుకే టి డి పి అధినేత నారా చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారా అని టి డీ పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నారా చంద్రబాబు నాయుడిపై నిరంకుశత్వంగా కేసులు పెట్టి వేదించినందుకు వ్యతిరేకంగా భీమిలి జోన్ 3వ వార్డు టి డి పి ఆధ్వర్యంలో సముద్ర తీరంలో నల్ల చొక్కాలు ధరించి నిరసన తెలియజేశారు.

ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసి, కొన్ని లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన నాయకుడిపై ఇలాంటి కేసులు పెట్టి వేధించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు. దోషులు పాలకులైతే నిర్దోషులకు శిక్షలు పడతాయని పెద్దలు చెప్పిన మాట వై సి పో తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నారు. 16 నెలలు జైల్లో ఉండి తీవ్రమైన ఆర్థిక నేరస్తుడిగా సిబిఐ ముద్ర వేసి 11 చార్జిషీట్లు ఉన్న నాయకుడి చేతిలో రాజ్యాధికారం ఉంటే రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం అవుతుందని అన్నారు. కొన్ని లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ లోనే అవినీతి జరిగిందని ముద్ర వేయడం దెయ్యాలు వేదాలు అల్లినట్లు ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు బెయిల్ పెట్టుకుంటే 24 గంటల్లో వస్తుందని కానీ మచ్చలేని చంద్రునిగా నిర్దోషిగా ప్రజల ముందుకు రావాలన్నదే ఆయన ఆలోచన అని, ఇది చంద్రబాబు నిజాయితీకి నిదర్శనమని అన్నారు. దేశంలో ఉండే ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న సాఫ్ట్ వేర్లు, ఇతర దేశాల్లో ఉండే వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు బాబుతో మేము అంటూ రోడ్డుమీదకు వచ్చి మద్దతు ఇస్తున్నారంటే అది చంద్రబాబు చరిష్మా అని అన్నారు.

తెలుగుదేశం, జనసేన కలయికతో వైకాపా నాయకుల్లో గుబులు మొదలయిందని, అధినేత జైల్ నుండి నిబద్ధతతో బయటకు రావడం ఖాయమని గంటా నూకరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, మాజీ కౌన్సిలర్స్ చురకల రమణ, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, అర్ధపాకల గురునాథ్, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, నాయకులు వాడమొదలు సత్యారావు, గండిబోయిన పొలిరాజు, అప్పికొండ నూకరాజు, రాజగిరి రమణ, కంచెర్ల కామేష్ , డింగి సత్యనారాయణ, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చంద్రయాన్ -3 వినాయక మండపం



భీమునిపట్నం : విజయబాను న్యూస్ భీమిలి కీటిన్ పేటలో కొందరు యువకులు వినూత్నమైన ఆలోచన తో చంద్రయాన్ -3 వినాయక మండపం ఏర్పాటు చేసారు.అయితే ఈ కళ్యాణ మండపం పలువురుని విశేషంగా ఆకట్టుకుంది. గతం లో కూడా వినాయకుడిని సినిమా లో హీరో పాత్ర వేసే వేషాలు తో తయారు చేసేవారు. కాగా ఈసారి ఇటీవలే విజయవంతమై ప్రపంచంలో భారత దేశం ఘనత తెలిపిన చంద్రయాన్-3 మండపం ఏర్పాటు పై పలువురు ఆనందం వ్యక్తం చేసారు. అలాగే భీమిలి మండలం జీరుపేట గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఎస్ ఎస్ ఎం ఎల్సీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అయితే ఈ వినాయక ఉత్సవాలు లో వినాయకుడు విగ్రహం ను నీలాపు శంకర్రెడ్డి,ఆయన కుటుంబ సభ్యులు అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో మొదటి రోజు వినాయకునికి ప్రత్యేక పూజలు విగ్రహదాత ఆధ్వర్యంలో జరిగాయి. ఈ మహోత్సవాలలో గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వేడుకలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు చిల్ల భాస్కర్ రెడ్డి, శివ ఆంజనేయ రెడ్డి, నీలాపు సురేష్ రెడ్డి,చిల్ల రాము,చిల్ల ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష శిబిరంలో గణపతి పూజలు నిర్వహించిన : తేదేపా నేతలు

రాజాం : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా "బాబు కి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" కార్యక్రమం లో భాగంగా రాజాం అంబేద్కర్ జంక్షన్ దీక్ష శిబిరంలో వినాయకుని విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి వినూత్నరీతిలో నిరసన వ్యక్తం చేశారు. సైకో సీఎం జగన్ మోహన్ రెడ్డి కి మంచి జ్ఞానాన్ని ఇవ్వాలన్నారు.చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా ప్రజాక్షేత్రంలో వచ్చి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసును తొలగాలని.రాష్ట్రానికి పట్టిన ఈ మహమ్మారి నియంత సీఎం పీడ విరుగడ అవ్వాలని. సైకిల్ ప్రభుత్వంలో సీఎం గా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రానికి సంక్షేమం అభివృద్ధి అందేవిధంగా పూజాది కార్యక్రమాలు తేదేపా నేతలు చేసి వినాయకున్ని వేడుకొన్నారు.అనంతరం బాబుతో నేను కరపత్రాలను నాయకులు పంపిణీ చేశారు.



సంస్కృతిక విభాగం అధ్యక్షులు చింతపల్లి చినపోల రాజు ఆధ్వర్యంలో విశాఖ బెల్లం గణపతి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా టిడిపి జాతియ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై మోపిన అక్రమ కేసులను విముక్తి చెందాలని త్వరలోనే ఆయనకు బెయిల్ రావాలని దేవుడు ఆయనకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రాబోయే రోజుల్లో మరోసారి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటూ ఆయన వయసును 73 ఏళ్లు కాబట్టి 73 కేజీల బెల్లం నైవేద్యంగా వినాయకుడికి సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ సీనియర్ నాయకులు పుక్కళ్ల అప్పన్న, బొట్ట పరదేశి యాదవ్, మజ్జి త్రినాథ్, వాడమోదుల వీర్రాజు, గరికిన ప్రతాప్, కొట్యాడ సూరి అప్పారావు, శ్రీధర్, నాగల మణి తదితరులు పాల్గొన్నారు

# విజయభాను సంపాదకీయం

## ప్రతి మూలనూ స్పృశిస్తోంది

డిజిటల్ సాంకేతికత మానవ జీవితంలోని ప్రతి అంశానికీ విస్తరించింది. ప్రతి మూలనూ స్పృశిస్తోంది. మన దైనందిన జీవితానికి సాంకేతికత కీలకంగా మారింది. కంప్యూటర్లకు శక్తినిచ్చే ఆపరేటింగ్ సిస్టమ్ నుంచి... స్మార్ట్‌ఫోన్‌లలోని యాప్‌ల వరకూ- సాఫ్ట్‌వేర్ సాంకేతికతే మన దైనందిన చర్యలను నిర్వచిస్తోంది. ఏదైనా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కానీ, యాప్ కానీ మన అవసరాలకనుగుణంగా పనిచేస్తోందంటే...అందుకు అవసరమైన సోర్స్‌కోడ్ ఆ సాఫ్ట్‌వేర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వుంటుంది. ఇది చాలామంది కంప్యూటర్ వినియోగదారులకు తెలియని, చూడని సాఫ్ట్‌వేర్ భాగం. ఒక ప్రోగ్రాం ఎలా పనిచేస్తుందో, ఎలా పనిచేయాలో నిర్దేశించగల కోడ్ ఇది. మానవ మేధస్సు సృష్టించిన అద్భుత పరిజ్ఞానం ఇది. ప్రొప్రయిటరీ సాఫ్ట్‌వేర్‌లో సోర్స్‌కోడ్‌పై గుత్తాధిపత్యం యజమానికే వుంటుంది. సాఫ్ట్‌వేర్ ప్రపంచంపై దశాబ్దాలుగా కొందరి గుత్తాధిపత్యం కొనసాగుతూ వస్తోంది. డిజిటల్ సాంకేతికత మనిషి జీవితంలోకి చొచ్చుకొచ్చిన తర్వాత... ఈ గుత్తాధిపత్యం నుంచి బయటపడాలనే భావన మొలకెత్తింది. అలా మొలకెత్తిన అంకురమే ఫ్రీ సాఫ్ట్‌వేర్ భావన. 'శాస్త్రం నీ అస్త్రం/ మౌనం శ్మశానం/ అది కాదు జ్ఞానం/ పరీక్షించు సహేతుకంగా/ ప్రసంగించు సాధికారంగా/ సమిష్టి సూత్రం సరైన విధానం' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ఫ్రీ సాఫ్ట్‌వేర్... సాంకేతిక పురోగతి, వినియోగదారు సాధికారత, సామాజిక సమానత్వానికి మూలస్తంభం.

డబ్బు ఖర్చు చేయకుండా ఉచితంగా లభ్యమయ్యే సాఫ్ట్‌వేర్ మాత్రమేకాక... స్వేచ్ఛ అనే భావన చుట్టూ తిరిగే తత్వశాస్త్రం. 'ఏదైనా ప్రయోజనం కోసం ప్రోగ్రామ్‌ను అమలు చేసే స్వేచ్ఛ, ఆ ప్రోగ్రామ్ ఎలా పనిచేస్తున్నదో అధ్యయనం చేసే స్వేచ్ఛ, మన అవసరాలకు తగినట్లుగా మార్చుకునే స్వేచ్ఛ, ఆ సాఫ్ట్‌వేర్‌ను ఎవరికైనా పున:పంపిణీ చేయగల స్వేచ్ఛ' వుండాలని ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రిచర్డ్ స్టాల్‌మాన్ చెబుతారు. ఈ భావన సోర్స్ కోడ్‌ను వీక్షించడానికి, సవరించడానికి ఎవరినైనా అనుమతించడం ద్వారా, అప్పటివరకూ సాఫ్ట్‌వేర్‌పై వున్న యాజమాన్య హక్కు సమస్యకు సృజనాత్మక పరిష్కారాన్ని చూపడానికి అవసరమైన భూమికను ఫ్రీ సాఫ్ట్‌వేర్ సృష్టించింది. లైనక్స్ ఆపరేటింగ్ సిస్టమ్, వెబ్ సర్వర్లు, ఆండ్రాయిడ్ పరికరాలు, మొజిల్లా ఫైర్‌ఫాక్స్, జింప్, స్క్రైబస్ వంటి అనేక సాఫ్ట్‌వేర్లకు ఈ సాంకేతికతే ఆధారం. ఈ సాంకేతికత ఆధారంగానే కేరళ 'ఉచిత సాఫ్ట్‌వేర్‌లో ఛాంపియన్'గా నిలిచింది. అంతర్జాతీయ మోడల్‌గా 'స్కూల్‌వికీ' అనే పోర్టల్‌ను తీర్చిదిద్ది, ఇంటర్నెట్ కనెక్టివిటీలో దేశంలోనే ముందంజలో వుందని యునెస్కోచే ప్రశంసలు పొందింది. కేరళ విద్యారంగంలో ఉచిత సాఫ్ట్‌వేర్ సాంకేతికతను అనుసంధానం చేయడం ద్వారా సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టింది. రాష్ట్రంలో 15వేలకుపైగా పాఠశాలల్లో ఉచిత సాఫ్ట్‌వేర్‌ను నెలకొల్పడం ద్వారా విద్యారంగానికి సంబంధించి స్థానిక మాధ్యమంలో విస్తృతమైన సమాచారాన్ని నిక్షిప్తం చేసింది. సుమారు 2లక్షల ల్యాప్‌టాప్‌లు ఉచిత సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లతో పనిచేస్తున్నట్లు యునెస్కో నివేదిక స్పష్టం చేసింది. 'ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్రజాస్వామ్యం వైపు ఒక పెద్ద అడుగు. ఆర్థిక, సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ఎవరినైనా అనుమతిస్తుంది' అంటారు ఫ్రీసాఫ్ట్‌వేర్‌కి చెందిన పీటర్ బ్రౌన్. ఈ భావన సాధ్యమేనని కేరళ ఆచరణలో చూపింది. కేంద్రంతో సహా దేశంలోని అన్ని రాష్ట్రాలూ కేరళ నమూనాను ఆదర్శంగా తీసుకోవాలి. గుత్తాధిపత్య సాఫ్ట్‌వేర్ల ప్రభావం నుంచి బయటపడాలి.


కంప్యూటింగ్ సంస్కృతి నుండి ఉత్పన్నమయ్యే అత్యంత విజయవంతమైన సామాజిక ఉద్యమాలలో ఫ్రీ సాఫ్ట్‌వేర్ ఒకటి. ఆధునిక సాంకేతికత, స్వేచ్ఛ, ఆవిష్కరణను సమర్థించేలా ఉచిత సాఫ్ట్‌వేర్ అభివద్ధి చెందింది. అది డిజిటల్ యుగంలో మనం పాటించే విలువలకు ప్రతీక. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతులైన, సేవాతత్పరులైన ఎందరో ప్రోగ్రామర్ల మేధస్సుతో నడపబడుతోంది. 'మెదడన్నది మనకున్నది/ అది సరిగా పనిజేస్తే/ విశ్వరహ: పేటికా వి/ పాటన జరగక తప్పదు' అంటాడు శ్రీశ్రీ. ఒక్కమాటలో చెప్పాలంటే- వినియోగదార్లను చైతన్యం చేయడం, సాఫ్ట్‌వేర్‌పై కార్పొరేట్ల గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టడంపై ఉచిత సాఫ్ట్‌వేర్ విజయం ఆధారపడి వుంటుంది.



గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 14 వార్డులో నివాసం ఉంటున్న యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే రమణమూర్తి రాజు ఇంటికి వెళ్లి వైకాపా నవరత్నాల కరపత్రాన్ని అందజేస్తున్న కేకే రాజు, కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు తదితరులు.

# ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి

**- ఎమ్మెల్యే అప్పలనాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పుక్కల ధనలక్ష్మి శంకర్**



విజయనగరం(విజయభాను న్యూస్): నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవీఎంసీ 18వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుక్కళ్ళ ధనలక్ష్మి శంకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లిమర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగిన అప్పలనాయుడు జన్మదిన వేడుకల్లో శంకర్ పాల్గొని వినాయక ప్రతిమను బహుమతిగా అందజేసి దుశ్శాలువాతో సన్మానించిన అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అప్పలనాయుడు అత్యంత ప్రజాదరణ కలిగినటువంటి నాయకులని నిత్యం ప్రజల పక్షాన్న నిలిచే వ్యక్తిని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇటువంటి వ్యక్తులు శాసనసభ్యులుగా ఉంటే ఆ నియోజకవర్గ ప్రజలకు సేవలు మరింత ఉత్తమంగా అందుతాయని తెలిపేందుకు ప్రస్తుతం నెల్లిమర్లలో జరుగుతున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే సాక్ష్యాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అప్పలనాయుడు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ పదవులను అలంకరించాలని శంకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయిని గోవింద రెడ్డి, అశోక్‌కుమార్, రవి తదితరులు

## విద్యార్థుల చేత వ్యవసాయం చేయించడం ఎంతో శ్రేయస్కరం

భీమునిపట్నం : విజయబాను న్యూస్ : అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులు, వారి కుటుంబాలకు పోషకాహారం, విద్య నాణ్యతను మెరుగుపరచడానికి విద్యాసంస్థల్లో పంటలు పండించడం ఒక శక్తివంతమైన సాధనంగా ఉంటాయి అని ఆహార మరియు వ్యవసాయ సంస్థ ( ఎఫ్ ఏ ఓ) పేర్కొంటుంది అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె వి రత్నం పేర్కొన్నారు. ఈ మేరకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాసంస్థ లో మంగళవారం ఉదయం విద్యార్థులు పలు కూరగాయ మొక్కలు విత్తనాలు నాటారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, పోషకాహారం, విద్యా కార్యక్రమాలతో కలిసి ఉంటే మనోవికాసం కలుగుతుందన్నారు. ఆహార పదార్థాలు వృధా కావని, విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలలో విద్యార్థులు చేత వ్యవసాయం చేయిస్తూ చాలా సత్ఫలితాలు సాధించారన్నారు.

భీమునిపట్నం మండలంలోని రాయపాలెం విద్యాసంస్థలు గడిచిన ఏడు సంవత్సరాలుగా విద్యార్థుల చేత ప్రకృతి ఆధారంగా వ్యవసాయం చేస్తున్నామన్నారు. తాము చిన్నప్పుడు స్కూల్లో చదివే రోజుల్లో మూడవ తరగతి నుంచి వ్యవసాయం చేసామన్నారు. తమకు తమ చిన్నప్పుడే ప్రకృతి ఆధారంగా వ్యవసాయం చేయడం ఉపాధ్యాయులను నేర్పించడం జరిగిందన్నారు కె జి బి వి విద్యాసంస్థ ప్రిన్సిపాల్ గంగా మహాలక్ష్మి కుమారి మాట్లాడుతూ పలు మొక్కలు ఇప్పటికే పెంచుతున్నామని పంట లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. అయినప్పటికీ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు తాము సైతం ప్రకృతి ఆధారంగా పంటలు పండించేందుకు ముందుకు వచ్చామన్నారు. విద్యార్థులు తమ ఖాళీ సమయంలో ఒక అరగంట ఈ మొక్కల గురించి పట్టించుకుంటే వారందరికీ ఆరోగ్యకరమైన కూరగాయలు ఆకుకూరలు లభిస్తాయన్నారు. తమ విద్యాసంస్థలు ఇవన్నీ పెంచి విద్యార్థులకు తాము ఎలాంటి ఆహారం తింటున్నాము, ఎలాంటి ఆహారం తినకూడదు, ఆహారమే పరమ ఔషధం కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారం తమ విద్యార్థులకు లభించే విధంగా తాము కృషి చేస్తున్నామన్నారు. పలు మొక్కలు నాటిన అనంతరం విద్యార్థులు సైతం తాము చేస్తున్న ఈ కార్యక్రమం తమ ఆరోగ్యం కోసమేనా అని వివరించారు. శారీరక శ్రమ చేయడం ద్వారా తాము సైతం ఉన్నతంగా జీవించడానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు.

# కవి సమయం

## శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోండ్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

పంచమి ఉ. 10.42
విశాఖ మ. 12.47 వ.సా. 4.47ల 6.23

బుధవారం
20-09 -2023

a **మేషం:** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. b **వృషభం :** ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. c **మిథునం :** చిన్న తరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్ళు స్వీకరిస్తారు. d **కర్కాటకం :** ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. e **సింహం :** మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. f **కన్య :** నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. g **తుల :** దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. h **వృశ్చికం :** విద్యా ర్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. i **ధనుస్సు :** వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. j **మకరం :** సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. k **కుంభం :** కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. L **మీనం :** కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కు కుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరి ణామాలు ఎదు ర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందో ళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

# సంకీర్తన

## అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

## శివలింగారాధన ఫలితం!

పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్పటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివ లింగాలను ఆరాధించడం వలన, పుణ్య రాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.



# అటవీ సరిహద్దుల వివాదాలు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి

## - అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య చట్టాలు పటిష్టంగా అమలయ్యేలా చూడాలి

## - అధికారులు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకంగా సమగ్ర భూసర్వే నిర్వహిస్తోందని.. ఈ నేపథ్యంలో అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి అటవీ భూముల సరిహద్దులకు సంబంధించి ఎలాంటి

వివాదాలు లేకుండా చూడాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లా అటవీ కమిటీ, జిల్లా వన్యప్రాణి సంరక్షణ కమిటీ సమావేశాలు జరిగాయి. కలెక్టర్ కృతికా శుక్లా.. ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఎఫ్‌వో ఎస్.భరణితో కలిసి సమగ్ర భూ సర్వే-అటవీ సరిహద్దులు, సామాజిక అడవులు, మడ అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రస్తుతం సమగ్ర రీసర్వే జరుగుతున్నందున, దీన్ని సద్వినియోగం చేసుకుంటూ, అప్రమత్తతతో వ్యవహరించి అటవీ భూముల సరిహద్దులకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇందుకు అటవీ, రెవెన్యూ, సర్వే, భూ రికార్డుల అధికారుల సంయుక్త బృందాలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య చట్టాలు జిల్లాలో పటిష్టంగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. కోరింగ పరిసర ప్రాంతాల్లోని ఆక్వా రైతులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించాలని.. ఫిషింగ్ క్యాట్, తాబేళ్లకు ఎలాంటి అపాయం జరక్కుండా చూడాలన్నారు. అదే విధంగా జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతాల్లో ఉన్న కృష్ణజింక, నెమళ్లు తదితరాలకు అపాయం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పంట పొలాలకు వేసే విద్యుత్ కంచెల వల్ల వన్యప్రాణులకు జరుగుతున్న అపాయంపై క్షుణ్నంగా పరిశీలించి.. తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్లు తీరానికి వచ్చి గుడ్లు పెట్టే సమయాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించాలని.. హోప్ ఐలాండ్ ప్రాంత మత్స్యకారులు ఆ సమయాల్లో ట్రాల్సర్ వినియోగించకుండా చూడాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. జగ్గంపేట వంటి కోతుల బెడద ఎక్కువగా ఉన్న

ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి.. వాటిని పట్టుకొని, అటవీ ప్రాంతాల్లో వదలడం, అదే విధంగా స్టెరిలైజేషన్‌కు చర్యలు సుకోవాలని ఆదేశించారు. వేసవిలో అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని.. ఒకవేళ మంటలు చెలరేగిన సందర్భంలో పరిసర గ్రామాల ప్రజలు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.

జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరివర్తన కార్యక్రమాల వల్ల చాలావరకు నాటుసారా సమస్య తొలగిందని ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. ఏలేశ్వరం, కోరింగ తదితర ప్రాంతాలపై అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కాకినాడ ఆర్‌డీవో ఎన్‌వీవీ సత్యనారాయణ, సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజల్, పశుసంవర్ధక శాఖ జేడీ డా. సూర్యప్రకాష్‌రావు, మత్స్యశాఖ జేడీ పీవీ సత్యనారాయణ, డీపీవో ఆర్.విక్టర్, ఏడీ సర్వే బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏం తప్పు చేశారని తెదేపా నేతల గృహ నిర్బంధాలు

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా తెదేపా నేతల గృహ నిర్బంధాలను తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు. సైకో రెడ్డి పాలనలో దేవుడిని చూసే భాగ్యం కూడా లేదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డీ.. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేవని గుర్తుంచుకో అని అచ్చెన్న వ్యాఖ్యానించారు. జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన చంద్రబాబుపై జగన్ అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించారని మండిపడ్డారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని భగవంతుడిని ప్రార్థించేందుకు ఆలయాలకు వెళ్తున్న తెదేపా నేతలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. వారు ఏం తప్పు చేశారని గృహ నిర్బంధాలు చేస్తున్నారని అచ్చెన్నాయుడు నిలదీశారు. “దేవుడికి బాధలు చెప్పే స్వేచ్ఛ కూడా జగన్ పాలనలో లేదనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? చంద్రబాబు అరెస్ట్ జరిగినప్పటి నుంచి తెదేపా నేతలను గృహనిర్బంధం చేస్తూనే ఉన్నారు. మీ అరాచకాలు బయటపడతాయని భయమా? మా వాళ్లు చేసిన తప్పేంటి? ఎక్కడైనా విధ్వంసాలకు, చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడ్డారా? పోలీసులు చట్టాలను అతిక్రమించి వ్యవహరిస్తున్నారు. హద్దులు దాటి అణచివేతకు గురి చేస్తున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి పైశాచికానందం పొందుతున్న వైకాపా నేతల మాటల్ని పోలీసులు వినొద్దు. చంద్రబాబు కోసం అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వస్తుంటే వారిని అడ్డుకోవడం దేనికి సంకేతం? ఎన్నికలు దగ్గర పడుతున్నా.. రాజారెడ్డి రాజ్యాంగాన్నే అమలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం” అని అచ్చెన్న అన్నారు.

# తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్నవరంలో పాదయాత్ర



అన్నవరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని,అక్రమ కేసులు నుండి కడిగిన ముత్యం లా బయట పడాలి అని కోరుకుంటూ జిల్లా టీడీపీ పెద్దలు,పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో అన్నవరం సత్యనారాయణ స్వామివారి ఆలయం నకు పాదయాత్ర గా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వరుపుల.సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో శ్రీ సత్య నారాయణ స్వామివారిని దర్శనం చేసుకొన్నారు. ఈ కార్యక్రమం ఎస్.ఆర్.రెసిడెన్సీ నుండి కొనసాగిన ఈ పాదయాత్ర స్వామివారి తొలి పావంచాల వద్ద నుండి మెట్లు మార్గంలో కొండ పైకి చేరుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు

మెట్టు మెట్టుకి హారతి కర్పూర దీపాలు వెలిగిస్తూ సత్యదేవా నమో నమః అంటూ శ్రీ సత్య దేవాయ నమః అంటూ అత్యంత భక్తి శ్రద్దలతో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొండ పై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి నియోజవర్గ దేశం ఇంచార్జ్ వరుపుల.సత్యప్రభ,మాజీ మంత్రి చిక్కాల. రామచంద్రరావు,జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్, వనమాడి. కొండబాబు,యనమల కృష్ణుడు,మహాసేన రాజేష్,చప్పిడి. వెంకటేశ్వరరావు, వెన్నా.శివ,పర్వత. సురేష్ స్దానిక నాయకులు మెరపల. నరసయ్య, సరమర్ల.మధుబాబు తదితర నాయుకులు పాల్గొన్నారు.

# గడప గడపకు ప్రోగ్రాం లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర



సాలూరు విజయ భాను న్యూస్ సెప్టెంబర్ 19 : సాలూరు మండలం పెదపదం పంచాయతీ బాగువలస గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమంగా 199వ రోజు గడప గడపకు ప్రోగ్రాం లో పాల్గొన్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి పిడిక రాజన్న దొర పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం లో గ్రామ మహిళలతో కోలాటం వేయడం జరిగింది అలాగే ప్రతి ఇంటికి వెళ్తుండగా ఒక మామ్మ రాజన్న దొర చేయి పట్టుకుని ఆశీర్వదించి మరల మీరే ఎమ్మెల్యేగా రావాలి మరల జగనే రావాలి భీకరంగా అరిసింది. ప్రోగ్రాం అనంతరం ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర బాగువలస సెంటర్లో మాట్లాడుతూ మా జగనన్న ప్రభుత్వంలో ఎక్కడ అవినీతి జరగలేదని గాంధీజీ కలల కన్నా రాజ్యాన్ని గ్రామాల్లో సచివాలయాలు తీసుకురావడం మా వైఎస్ఆర్ ప్రభుత్వం చెందిందని తెలిపారు. సచివాలయాలు వలన ఎక్కడ అవినీతి జరగకన్నా పరిపాలన జరుగుతున్నదని రాజన్న దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలూరు మండల వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి, బాగువలస సర్పంచ్ రెడ్డి సుకన్య, వైయస్సార్ పార్టీ నాయకులు దండి శ్రీనివాసరావు, సాలూరు మండల అధికారులు, సచివాలయం సిబ్బంది మండల నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు అభిమానులు పాల్గొన్నారు.

2

# ఘనంగా గణనాధుని ఉత్సవాలు



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో మారుతీనగర్ 3వ లైన్లో యువకులు, పెద్దలు సోమవారం వినాయకచవితి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. పెద్ద సైజులోని వినాయకుని ప్రతిమను ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. మారుతీనగర్ పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కొత్త విధానాలు వల్ల ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు

### చిట్టం మురళి జనసేన అధ్యక్షుడు



అనంతగిరి విజయభాను న్యూస్ : ఫేస్ హాజరు వేసుకుని పాఠశాల ప్రారంభం చెయ్యాలి. అదేసమయంలో ఆదివాసీ ప్రాంతాల్లో నెట్వర్క్ అందని మారుమూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు బాధలు వర్ణానీతం ప్రభుత్వానికి పారదర్శకత లేదు కానీ పనిచేసే ఉద్యోగులను రకరకాల ఆంక్షలు పెట్టి వారినుంచి ఫలితం తో కూడిన విధి నిర్వహణ ఫలితాలు సాధించలేమనే సత్యాన్ని ఎప్పుడు ఈ ప్రభుత్వం తెలుసుకుంటుందో అర్థం కావట్లేదని ,అలాగే పాఠశాల ఆవరణలో బాత్ రూములు, తదితర పరిశుభ్రత,విషయాలు పిల్లల మెస్ కి సంబందించిన అనేక విషయాలు ప్రభుత్వానికి తెలియజేయడానికి ఉపాధ్యాయులు పడుతున్న కష్టం చూస్తుంటే పని చేసే ఉద్యోగులకేన ఆంక్షలు? ప్రజాప్రతినిధులు మాత్రం అవినీతి,అక్రమాలు చేస్తూ నిజాయితీగా పనిచేసే ఉపాధ్యాయులపై ఎందుకు ఈ కక్ష పూరిత వైఖరి ప్రభుత్వం అవలంబిస్తుందో అర్థం కాని పరిస్థితి ఉదయం 9 గంటలకే పాఠశాలకు చేరుకుని అక్కడనుంచి నెట్వర్క్ ఉన్నప్రాంతాలను చూసుకుని కొండలు గుట్టలు ఎక్కి ఆన్లైన్ లో పేస్ హాజరు నమోదు చేయాలి.

ఆ తర్వాత పాఠశాల విద్యార్థులు వివరాలు నమోదు చెయ్యాలి. కచ్చితంగా ఇలా చేస్తే సమయం వృధా కావడమే కాకుండా విధ్యరులకు లివిద్య బోధనలి లిబోధించాల్సిన సమయం వృధా దాని వల్ల విధ్యారుల ప్రతిభ కుంటుపడుతుందిలి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను జనసేనపార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి స్పందిస్తూ మేము ఖం డిస్తు న్నామన్నారు.

# కుట్ర పూరితంగానే తప్పుడు నివేదికలు: పయ్యావుల

అమరావతి: కుట్రపూరితంగానే శరత్ అసోసియేషన్‌తో తప్పుడు నివేదికలు తెప్పించుకొని తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై కేసులు పెట్టారని ఆ పార్టీ అధికార ప్రతినిధి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. చంద్రబాబును అరెస్టు చేసినందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆత్మరక్షణలో పడిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి 42 కేంద్రాలకు సామగ్రి సరఫరా జరిగిందని, వాటన్నింటిలోనూ భౌతిక విచారణ చేసి రిపోర్డు ఇవ్వాలని అన్నారు. “ 42 కేంద్రాల్లో ఉన్న ఎక్విప్‌మెంట్ చూపిస్తూ వీడియోలు చూపిస్తాం. ఏ ఎక్విప్‌మెంట్ అడిగితే ఆ ఎక్విప్‌మెంట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో కనిపిస్తుంది.

# మత్స్యకారులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి...

యానాం నియోజకవర్గంలో ఉన్న 13 గ్రామాల మత్స్యకారులకు ఓఎన్జిసి చమురు సంస్థ చెల్లించవలసిన నష్టపరిహారం తక్షణమే బాదితులకు చెల్లించాలని కోరుతూ మంగళవారం మత్స్యకార నాయకులు మల్లాడి సత్తిబాబు అద్వర్యంలో ధర్నా చేపట్టారు. స్థానిక పరిపాలనాధికారి కార్యలయం సమీపంలో జెండా స్తంభం వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆందోళన చేశారు ఈ సందర్భంగా దీక్షా సిబిరంలో మల్లాడి సత్తిబాబు ఆర్థాని దినేష్, మల్లాడి బీరాస్వామి, ప్రెస్సింగ్ రాంబాబు, లంకే జాన్, దూలిపూడి మధు, పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు,లంకే నాగూరు తదితరులు మాట్లాడారు చమురు సంస్థలు సముద్ర గర్భంలో చేపట్టే కార్యకలాపాల వల్ల ఉపాధి కోల్పోయిన మత్స్యకార నిరుపేద కుటుంబాలకు పరిహారంగా పుదుచ్చేరి ప్రభుత్వానికి చమురు సంస్థ అందించిన 75 కోట్ల రూపాయలు వడ్డీతో సహ తక్షణమే బాధిత మత్స్యకారులకు చెల్లించాలని డిమాండ్ చేశారు స్థానిక ప్రజాప్రతినిధి, మాజీ మంత్రి లు తూత్తు మంత్రంగా చేస్తున్నారే



తప్ప మనస్ఫూర్తిగా మత్స్యకారులకు పరిహారం అందించాలనే తపన వారెవరిలోనే లేదన్నారు కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ సంబంధం లేని ఈ పరిహారం ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రైవేట్ సంస్థ అందించిన పరిహారం అందించడానికి అవసరంలేని, అనవసరమైన అనేక నిబంధనలు పేరుతో కాలియాపన చేయటం వల్ల మత్స్యకారులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బుధవారం జరగబోయే పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాల్లో ఈ పరిహారం దరఖాస్తు చేసుకున్న ప్రతి మత్స్యకారుడికి



ఆంధ్రాలో అందించిన మాదిరిగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఉద్యోగులు మినహా ప్రతి మత్స్యకారుడికి ఈ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు అనంతరం ఇన్చార్జి పరిపాలన అధికారి ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు వందలాదిగా ఈ ధర్నా కార్యక్రమంలో మత్స్కర గ్రామాల ప్రజల పాల్గొని జయప్రదం చేసినందుకు మల్లాడి సత్తిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.




# అక్టోబర్ 3 నుంచి ఈవీఎంల తొలిదశ పరిశీలన, తనిఖీ ప్రక్రియ

## - జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా


కాకినాడ (విజయభాను న్యూస్) : జిల్లాకు కొత్తగా వచ్చిన ఈవీఎం, వీవీప్యాట్స్‌ల పనితీరును బెల్ ఇంజనీర్లతో పరిశీలన, తనిఖీ ప్రక్రియ అక్టోబర్ 3వ తేదీన ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. మంగళవారం కాకినాడ పాత బస్టాండు సమీపంలో ఉన్న భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ భవన్‌ను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. రెవెన్యూ, ఎన్నికలు, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ కాకినాడ జిల్లాకు సంబంధించి ఈవీఎం, వీవీప్యాట్స్ తొలిదశ పరిశీలన ప్రక్రియ 20 రోజుల పాటు సాగనుందన్నారు. ఈ ప్రక్రియ నిర్వహించేందుకు స్థానిక అంబేద్కర్ భవన్‌ను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బెంగళూరు నుంచి బెల్ కంపెనీకి చెందిన 15 మంది ఇంజనీర్ల బృందం ఈ ప్రక్రియలో పాల్గొంటుందని.. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను జిల్లాలోని రెవెన్యూ, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి కూడా విధులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. జిల్లాకు కొత్తగా వచ్చిన ఈవీఎం మెషీన్స్ పనితీరు పరిశీలన ప్రక్రియను అక్టోబర్ 3న ప్రారంభించి.. అక్టోబర్ 23 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ ప్రక్రియలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వయంగా వచ్చి ప్రక్రియను పరిశీలించవచ్చని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌వో కె.శ్రీధర్ రెడ్డి, కాకినాడ ఆర్‌డీవో ఎన్‌వీవీ సత్యనారాయణ, సోషల్ వెల్ఫేర్ జేడీ డీవీ రమణమూర్తి, అర్బన్ తహశీల్దార్ పి.సీతాపతిరావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# మధుమేహానికో కోత

## ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ చికిత్సలు







అసలే ఊబకాయం. ఆపై మధుమేహం. రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. బరువు తగ్గితే రెండింటినీ అదుపు చేసుకోవచ్చు. ఇందుకు ఆహార, వ్యాయామ నియమాలు కీలకమన్నది నిజమే గానీ నూటికి పది మందికే ఇవి ఉపయోగపడుతున్నాయి. మిగతావారి సంగతేంటి? ఇలాంటివారి కోసమే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు పుట్టుకొచ్చాయి. ఇవీ అందరికీ చేయటం కుదరదు. చాలామంది శస్త్రచికిత్సల మాట వినగానే బెంబేలెత్తి పోతుంటారు కూడా. ఈ నేపథ్యంలో మధ్యేమార్గంగా ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ పద్ధతులు సరికొత్త ఆశలు రేపుతున్నాయి.

ఊబకాయం పెద్ద సమస్య. దీంతో మధుమేహం ముప్పు పెరుగుతుంది. మధుమేహం మరింత తీవ్రమవుతుంది కూడా. రోజురోజుకీ వీటి బారినపడుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య గణన ప్రకారం.. తెలంగాణలో 41.7% మంది మగవారు, 40.2% మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయం గలవారే. ఆంధ్రప్రదేశ్‌లోనైతే 44.4% మంది మగవారు, 37.7% మంది మహిళలు వీటితో సతమతమవుతున్నారు. అంతేకాదు.. పెద్దవారిలో సుమారు 20% మంది మధుమేహంతోనూ బాధపడుతున్నారు. ఊబకాయానికీ మధుమేహానికీ ప్రత్యక్ష సంబంధం ఉంటుండటం.. ఇవి రెండూ గలవారికి గుండెజబ్బులు, కాలేయానికి, క్లోమానికి కొవ్వు పట్టటం, అవయవాల చుట్టూ కొవ్వు పేరుకోవటం, కీళ్లు అరగటం, స్తంభన లోపం వంటి సమస్యల ముప్పు పెరుగుతుండటం వల్ల బరువు తగ్గించుకోవటం తక్షణ ప్రాధాన్యంగా మారిపోయింది. కనీసం 10% బరువు తగ్గినా సమస్యలను చాలావరకు తగ్గించుకోవచ్చు. ఇందుకు నిన్న మొన్నటి వరకు జీవనశైలి మార్పులు తప్ప మరో మార్గం కనిపించేది కాదు. వీటితో ఫలితం కనిపించకపోతే ఇక అంతే అనుకునేవారు. బరువును తగ్గించే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావటంతో కొత్త ఆశలు చిగురించాయి. అయితే శస్త్రచికిత్సలు చాలామందికి అనువైనవి కాకపోవటం, వీటిని చేయించుకోవటానికి భయపడటం పెద్ద అవరోధంగా మారింది. ఇలాంటి ఇబ్బందులను తప్పించటానికి ఎండోస్కోపిక్ పద్ధతిలో చేసే చికిత్సలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ఉద్దేశం- పొట్ట మీద ఎలాంటి కోత పెట్టకుండానే లోపల్నుంచే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించటం, పేగుల పనితీరును మార్చటం.

### రెండు పద్ధతులు..

బేరియాట్రిక్ ఎండోస్కోపీ పద్ధతులను జీర్ణాశయానికే పరిమితమయ్యేవి, పేగుల పనితీరును మార్చేవి.. ఇలా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. జీర్ణాశయానికి చేసే చికిత్సలు బరువు తగ్గటానికి.. చిన్నపేగుల్లో చేసే చికిత్సలు మధుమేహం అదుపులోకి రావటానికి తోడ్పడతాయి.

### 1. జీర్ణాశయ చికిత్సలు

తిండి తగ్గితే బరువు తగ్గుతుంది. ఇది అందరికీ తెలిసిందే. ఆ విషయం తెలిసినా తిండి తగ్గించుకోలేకపోతే? జిహ్వా చాపల్యాన్ని ఆపుకోలేకపోతే? ఇలాంటివారి కోసం పురుడు పోసుకున్నవే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించే చికిత్సలు.

బుడగ అమర్చటం (ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్) జీర్ణాశయంలో బెలూన్‌ను ప్రవేశపెట్టి, తిండిని తగ్గించేలా చేయటం దీని ప్రత్యేకత. బెలూన్లలో ఓర్బెరా, ఓబలాన్, ట్రాన్స్‌పైలోరిక్ వంటి రకాలున్నాయి. బెలూన్‌ను ఎక్కడ ఉంచాలి? ఎప్పుడు తీయాలి? అనే దాన్ని బట్టి ఎవరికేది ఉపయోగపడుతుందన్నది నిర్ణయిస్తారు. అవసరమైతే రెండు, మూడు బెలూన్లు ప్రవేశపెట్టొచ్చు. ఓర్బెరా బెలూన్‌ను లోపలికి పంపించాక, దాన్ని చేరుకొని సెలైన్ ద్రావణంతో నింపుతారు. ఓబలాన్ బెలూన్ మాత్రలా ఉంటుంది. దీనికి ఒకవైపున సన్నటి గొట్టం ఉంటుంది. ముందు గొట్టాన్ని పట్టుకొని మాత్రను మింగిస్తారు. అల్ట్రాసౌండ్ పరీక్షలో చూస్తూ జీర్ణాశయంలో అవసరమైన చోట కుదురుకునేలా చేస్తారు. ఇది స్థిరపడ్డాక గొట్టం ద్వారా బెలూన్‌లోకి గాలిని నింపుతారు. అవసరమైతే ప్రతి నాలుగు వారాలకు ఒకటి చొప్పున ఇలాంటి బెలూన్లను మూడు వరకు అమరుస్తారు. ట్రాన్స్‌పైలోరిక్ బెలూన్ అయితే కొద్దిగా మత్తుమందు ఇచ్చి అమర్చాల్సి ఉంటుంది. ఇందులో పెద్ద బెలూన్‌కు మరో చిన్న బెలూన్ అనుసంధానంగా ఉంటుంది. ఎండోస్కోప్ ద్వారా దీన్ని లోపలికి పంపించి, సెలైన్ ద్రావణంతో నింపుతారు. పెద్ద బెలూన్ జీర్ణాశయంలోనే ఉంటుంది. చిన్న బెలూన్ అక్కడే ఉండొచ్చు లేదూ చిన్నపేగులోకి జారిపోవచ్చు. ఈ ప్రక్రియ 15-30 నిమిషాల్లోనే పూర్తవుతుంది. కొద్ది గంటల్లోనే ఇంటికి వెళ్లిపోవచ్చు. పద్ధతి ఏదైనా బెలూన్ చేసే పని ఒక్కటే. జీర్ణాశయం పరిమాణాన్ని తగ్గించటం. దీంతో కొంచెం తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. తిండి తక్కువగా తినటం వల్ల బరువు తగ్గుతుంది. గ్లూకోజూ అదుపులోకి వస్తుంది.

శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 30-40 గలవారికి, జీవనశైలి మార్పులను కచ్చితంగా పాటించటానికి అంగీకరించినవారికి బెలూన్ చికిత్స చేస్తారు. ఇంతకుముందు జీర్ణాశయ, అన్నవాహిక సర్జరీలేవీ చేయించుకొని ఉండకూడదు కూడా. సాధారణంగా బెలూన్‌ను ఏడాది దాటాక తీస్తారు.

### లోపల్నుంచి కుట్టటం (స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ)

జీర్ణాశయాన్ని కత్తిరించకుండా లోపల్నుంచే కుట్లు వేసి, సైజు తగ్గించటం దీనిలోని కీలకాంశం. ముందుగా స్వల్పంగా మత్తుమందు ఇచ్చి, నోటి ద్వారా ఎండోస్కోపీని జీర్ణాశయంలోకి పంపిస్తారు. తర్వాత ఒంపు తిరిగి ఉండే జీర్ణాశయం వైపున లోపల్నుంచే అధునాతన పరికరంతో కుట్లు వేస్తారు. దీంతో జీర్ణాశయం గొట్టం మాదిరిగా, అరటిపండు ఆకారంలోకి మారుతుంది. జీర్ణాశయం సైజు సుమారు 70-80% వరకు తగ్గిపోతుంది. అందువల్ల కొంచెం తినగానే కడుపు నిండుతుంది. జీర్ణాశయం కేలరీలు గ్రహించుకోవటమూ తగ్గుతుంది. ఆహారం ఎక్కువసేపు అక్కడే ఉండటం వల్ల చాలాసేపు ఆకలి వేయకుండానూ ఉంటుంది. ఇవన్నీ బరువు, గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి.

బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారు, సర్జరీ ఇష్టం లేనివారు దీన్ని చేయించుకోవచ్చు. 18 ఏళ్లు పైబడి, బీఎంఐ 30 కన్నా ఎక్కువగా ఉండేవారికే దీన్ని చేస్తారు. బెలూన్‌తో పోలిస్తే ఇది దీర్ఘకాలం.. 4-5 ఏళ్ల వరకు బరువు అదుపులో ఉండేలా చేస్తుంది. కుట్లు జీవితాంతం ఉన్నా ఏమీ కాదు. దుష్ప్రభావాలేవీ ఉండవు. జీర్ణాశయం స్వభావం, పనితీరు ఏమీ మారదు. పోషకాల లేమి తలెత్తదు.

### 2. చిన్నపేగు చికిత్సలు

ఇవి ప్రధానంగా మధుమేహం కోసం ఉద్దేశించినవి. మనం తిన్న ఆహారం జీర్ణమై, అందులోని పోషకాలు ఒంట బట్టటానికి చిన్నపేగు కీలకం. గ్లూకోజు స్థాయులను తగ్గించే జీఎల్‌పీ-1 వంటి హార్మోన్లు ఇందులోనే ఉత్పత్తి అవుతుంటాయి. నిజానికి చిన్నపేగు మొత్తం ఒకటే అయినా పోషకాలను గ్రహించుకోవటంలో ఒకో భాగం ఒకోలా ఉపయోగపడుతుంది. దీన్ని డియోడినం (తొలిభాగం), జెజునం (మధ్యభాగం), ఇలియం (చివరిభాగం) అని మూడు భాగాలుగా విభజించుకోవచ్చు. ఇవి జీవక్రియల్లో వేర్వేరు పనులను నిర్వర్తిసుంటాయి. అందుకే మధుమేహ నియంత్రణలో ఇప్పుడు చిన్నపేగు మీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. మున్ముందు మధుమేహ చికిత్సలో ఇలాంటి శస్త్రచికిత్స పద్ధతులే ప్రధానం కానున్నాయి.

### పేగులో గొట్టం (డియోడినల్-జెజునల్ బైపాస్ లైనర్)

దీన్ని డియోడినల్ స్లీవ్ అనీ అంటారు. తిన్న ఆహారాన్ని చిన్నపేగు తొలిభాగం, మధ్యభాగం మొదట్లో జీర్ణం కాకుండా చేయటం దీని ఉద్దేశం. ఎండోస్కోప్ ద్వారా మృదువైన, పలుచటి పొరతో కూడిన గొట్టంలాంటి పరికరాన్ని (ఎండోబ్యారియర్) చిన్నపేగు మొదట్లో అమర్చటం ఇందులోని కీలకాంశం. పరికరం సుమారు 60 సెంటీమీటర్ల పొడవుంటుంది. కిరీటంలా ఉండే దీని తలభాగాన్ని జీర్ణాశయం అడుగున బిగించి, కింది భాగాన్ని చిన్నపేగులో జెజునం మధ్యలోకి జారవిడుస్తారు. తర్వాత రంగు ద్రవాన్ని లోపలికి పంపించి పరికరం సరిగా కుదురుకుందో లేదో చూస్తారు. ఎండోబ్యారియర్ మూలంగా జీర్ణాశయంలో ముద్దగా మారిన ఆహారం డియోడినం, జెజునం తొలిభాగంలో జీర్ణం కాకుండానే కిందికి వెళ్లిపోతుంది. ఫలితంగా పేగులు పోషకాలు గ్రహించుకోవటం తగ్గుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించే జీఎల్‌పీ-1 హార్మోన్ స్థాయులు పెరగటానికీ ఇది తోడ్పడుతుంది. ఇలా రక్తంలో గ్లూకోజు స్థాయులు తగ్గేలా చేస్తుంది. జీఎల్‌పీ-1 హార్మోన్ మెదడు మీదా ప్రభావం చూపుతుంది. కడుపు నిండిన భావన కలిగించి, బరువు తగ్గటానికి దోహదం చేస్తుంది.

మధుమేహం నియంత్రణలో లేని ఊబకాయులకు, బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారికి, భారీ ఊబకాయులకు, ఇతరత్రా శస్త్రచికిత్సల కోసం గ్లూకోజు మోతాదులు తగ్గించుకోవాలని అనుకునేవారికిది బాగా ఉపయోగపడుతుంది. ఇది గంటలోనే పూర్తయ్యే చికిత్స. అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. గొట్టాన్ని ఆరు నెలల తర్వాత తొలగించొచ్చు. కావాలంటే ఏడాది వరకు కొనసాగించొచ్చు. అవసరమైతే మార్చి, కొత్తది వేసుకోవచ్చు. దీంతో రక్తంలో మూడు నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు కూడా 10-12% వరకు తగ్గటం విశేషం.

### జిగురుపొరను సరిదిద్దటం (డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్)

మధుమేహంతో బాధపడేవారిలో చిన్నపేగు తొలిభాగంలోని జిగురుపొర (మ్యూకస్) మందంగా తయారవుతుంది. దీంతో గ్లూకోజు మోతాదులను నియంత్రించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గుతుంది. దెబ్బతిన్న పొరను తొలగించి, పునరుత్తేజితం చేస్తే గ్లూకోజు స్థాయులూ నియంత్రణలోకి వస్తాయి కదా. డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్ (డీఎంఆర్) చేసే పని ఇదే. ఇందులో ముందుగా నోటి ద్వారా డియోడినంలోకి ఎండోస్కోప్‌ను పంపిస్తారు. అనంతరం జిగురుపొరలోకి సెలైన్ ద్రావణాన్ని ఎక్కించి, ఇతర పొరలు వేరయ్యేలా చేస్తారు. ఎండోస్కోప్ ద్వారా మరో ప్రత్యేక గొట్టాన్ని పంపిస్తారు. దీని చివర ఉండే వేడి బెలూన్ సాయంతో మందంగా మారిన జిగురుపొరను కాల్చేస్తారు. కొంత కాలానికి అక్కడ కొత్త జిగురుపొర పుట్టుకొస్తుంది.


### జిగురుపొరను కాల్చటం పునరుత్తేజితమైన జిగురుపొర

మందులతో గ్లూకోజు నియంత్రణలో రానివారికిది సురక్షితమైన, సమర్థమైన చికిత్స అనుకోవచ్చు. దీంతో హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతుంది. ఒక మాదిరి మధుమేహం గలవారికి మందుల అవసరం తప్పుతున్నట్టు, మధుమేహం మరీ ఎక్కువగా గలవారు మందుల మోతాదులు తగ్గించుకుంటున్నట్టు న్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. దీన్ని చేయించుకున్నాక అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. కాకపోతే ఇది తాత్కాలిక ప్రక్రియ. అవసరమైతే ఆర్నెల్లకోసారి చేయాల్సి ఉంటుంది. మనదేశంలో దీన్ని ప్రయోగాత్మకంగానే చేస్తున్నారు.

### జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి

బరువు, మధుమేహ చికిత్సలు చేయించుకున్నాక తొలి వారంలో ద్రవాలు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. ℓ 2-3 వారాల వరకు ద్రవాలతో పాటు మెత్తటి పదార్థాలు తినొచ్చు. ℓ 4వ వారం నుంచి రోజువారీ ఆహారం తీసుకోవచ్చు గానీ కేలరీలు తక్కువగా లభించేలా చూసుకోవాలి. ℓ ఆ తర్వాత కూడా ఆహార, వ్యాయామ నియమాలు కచ్చితంగా పాటించాలి.

# పుచ్చపండు లాంటి ఆరోగ్యం!



ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూరించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపండులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లుగానూ పనిచేస్తాయి. అంటే రోగనిరోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతాయన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా. కంటి చూపు మెరుగు: పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి. రక్త ప్రసరణ ఉత్తేజం: పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**రక్తపోటు అదుపు:** పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

**పుండ్లు మాన్పుతుంది:** ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది. ఆర్జినైన్ రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే పుండ్లు త్వరగా మానటానికీ దోహదం చేస్తుంది.

**విషతుల్యాలు పోగొడుతుంది:** పుచ్చపండులో నీరు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా ఇందులో ఖనిజాల పాళ్లు మెండు. అలాగే ఒంట్లో ఆమ్ల స్వభావాన్నీ తగ్గిస్తుంది. మూత్రం ఎక్కువగా వచ్చేలా చేస్తుంది. అందువల్ల ఒంట్లో పేరుకుపోయిన విషతుల్యాలు పోగొట్టుకోవాలని భావించేవారికిది ఎంతగానో ఉపయోగపడుతుంది.

**తక్షణ శక్తి:** పుచ్చపండు తేలికగా జీర్ణమవుతుంది. మంచి పిండి పదార్థాలు సైతం ఉండటం వల్ల తక్షణ శక్తినిస్తుంది. అందువల్ల నీరసం, నిస్సత్తువ వంటివి వెంటనే తగ్గుతాయి. మానసికంగానూ మంచి హుషారు, ఉత్సాహం చేకూరుతాయి.

**పలుకులూ మేలే:** పుచ్చకాయ గింజల్లోని పలుకుల్లో ఉండే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు సైతం మేలు చేసేవే. వీటిల్లో పీచు కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని ఇనుమడింపజేసేవే.

# ఎందుకీ నోటిపూత? సమస్య-సలహా



సమస్య: నేను గత 3 నెలలుగా నోటిపూతతో బాధపడుతున్నాను. ఏమాత్రం కారం తగిలినా నొప్పి, మంట పుడుతున్నాయి. రైబోఫ్లావిన్ మాత్రలు వాడాను. పెద్దగా ఫలితం లేదు. దీనికి కారణాలేంటి? పరిష్కారమేంటి?

సలహా: నోటిపూత (ఆఫ్తస్ అల్సర్లు) తరచూ చూసే సమస్యే. నాలుక, బుగ్గలు, పెదాల మీద ఎక్కడైనా పుండ్లు పడొచ్చు. కొందరికి చిగుళ్ల మీదా ఏర్పడొచ్చు. ఇవి చిన్నవే అయినా బాగా ఇబ్బంది కలిగిస్తాయి. ఏం తిన్నా నొప్పి, మంట వేధిస్తాయి. మీలాగే చాలామంది నోటిపూతకు ప్రధాన కారణం బి విటమిన్ల లోపమే అనుకుంటుంటారు. రైబోఫ్లావిన్ వంటి మాత్రలు కొనుక్కొని వేసుకుంటుంటారు. నిజానికివి ఎందుకు ఏర్పడతాయన్నది కచ్చితంగా తెలియదు. బి విటమిన్ల లోపంతో నోటిపూత రావటం అరుదనే అనుకోవచ్చు. దీనికి రకరకాల అంశాలు దోహదం చేయొచ్చు. కొందరికి మానసిక ఒత్తిడితో రావొచ్చు. ఇలాంటి పుండ్లు విద్యార్థుల్లో.. ముఖ్యంగా యుక్తవయసులో ఎక్కువగా చూస్తుంటాం. బుగ్గలు, పెదాల లోపలి భాగం పొరపాటున పండ్ల కింద పడటంతోనూ పుండ్లు ఏర్పడొచ్చు. కొన్నిరకాల వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ముఖ్యంగా హెర్పిస్ మూలంగానూ పుండ్లు ఏర్పడొచ్చు. కొందరికి సోడియం లారిల్ సల్ఫేట్‌తో కూడిన టూత్‌పేస్ట్, మౌత్‌వాష్‌లతోనూ తలెత్తొచ్చు. కాఫీ, గుడ్లు, ఛీజ్, మసాలాలు, పుల్లటి పదార్థాలు పడకపోవటమూ కారణం కావొచ్చు. జీర్ణాశయంలో పుండ్లకు దారితీసే హెలికోబ్యాక్టర్ పైలోరీ బ్యాక్టీరియా మూలంగానూ ఇవి ఏర్పడొచ్చు. సీలియాక్ డిసీజ్, క్రాన్స్, అల్సరేటివ్ వంటి జబ్బులూ దీనికి దారితీయొచ్చు. ల్యూపస్ వంటి స్వీయరోగనిరోధక సమస్యలతో బాధపడేవారిలోనూ చూస్తుంటాం.

మామూలుగానైతే నోటిపూత వారం, రెండు వారాల్లో దానంతటదే తగ్గుతుంది. పెద్దగా మందుల అవసరమేమీ ఉండదు. మీరు పుండ్లు ఎలా ఉన్నాయన్నది తెలియజేయలేదు. ఒకవేళ పుండ్లు పెద్దగా ఉన్నా, తరచూ వస్తున్నా, రెండు వారాలు దాటినా తగ్గకపోతున్నా, పుండ్లు పెదాల చివర్ల వరకు విస్తరిస్తున్నా, భరించలేని నొప్పి వస్తున్నా, పుండ్లతో పాటు జ్వరం వస్తున్నా చికిత్స అవసరమవుతుంది.

మీకు ఇలాంటి లక్షణాలేవైనా ఉంటే దగ్గర్లోని జనరల్ ఫిజిషియన్‌ను సంప్రదించటం మంచిది. కారణాలను విశ్లేషించి తగు చికిత్స చేస్తారు. మీకు ఏవైనా పదార్థాలు పడకపోతే వాటిని తినకపోవటం, పండ్లు కూరగాయలు ఎక్కువగా తినటం, నోటిని శుభ్రంగా ఉంచుకోవటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, కంటి నిండా నిద్రపోవటం ద్వారా వీటిని నివారించుకోవచ్చు.

# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా.**

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు , జాయింట్ కలెక్టర్లతో ఓటరు జాబితా సవరణ -2024 కార్యక్రమం పై సమీక్ష.**




విశాఖపట్నం, సెప్టెంబరు 19: ఓటరు జాబితా సవరణ–2024 కార్యక్రమం జిల్లాలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎలక్టోరల్ రోల్స్ - స్పెషల్ సమ్మర్ రివిజన్, 2024 మరణాలు/నకిలీ ఎంట్రీలు/అక్రమాలు/ ఫిర్యాదుల పరిశీలన, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు.రెండు సార్లు నమోదు కాబడిన వాటిని గుర్తించి ఒక పేరును జాబితా నుంచి తొలగించాలని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం -2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి అనర్హుల ఓటర్లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు అన్నింటిని పరిశీలన పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కి వివరించారు. డోర్ నెంబర్ లేని ఇళ్లలో ఉన్న ఓటర్లను తనిఖీ చేసి ఓటరు జాబితాలో అపడేట్ చేయడం జరిగిందన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి నట్లుగా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకున్నామన్నారు. తప్పుగా తొలిగించిన ఓటర్లు ఉంటే వారి నుండి ఫారం -6 తీసుకొని నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వే లో గుర్తించబడ్డ వారందరి నుండి సంబంధిత ఫారాలు తీసుకున్నామని, అనంతరం తగు చర్యలు చేపట్టడమైన దన్నారు. అలాగే ఫారం-6, 7, 8 లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా పరిశీలనను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంటింటి ఓటరు సర్వే పూర్తి చేశామని, అనమోలిస్ ఎంట్రీలు కూడా పరిశీలన చేస్తున్నామన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, ఆర్డీఓలు బాస్కర్ రెడ్డి, హుస్సేన్ సాహెబ్, డిప్యూటీ కలెక్టర్లు, ఈఆర్ఓలు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# 80 అడుగుల రోడ్డు విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేయండి

**- జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఎన్ఎస్టిఎల్ రోడ్డు వంటిళ్ళు హొటల్ వద్ద నుండి కుమారి ఫంక్షన్ హాలు వరకు 80 అడుగుల రోడ్డు విస్తరణకు ప్లాన్ తో పాటు మార్కింగ్ చేపట్టాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-8 పరిధిలోని ఎన్ఎస్టిఎల్ వద్ద ఉన్న వంటిళ్ళు హొటల్ నుండి కుమారి కళ్యాణ మండపం వెళ్ళు రోడ్డు మార్గాన్ని, రత్నగిరి కాలనీ, చిన్నముషిరివాడ, సుజాతా నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్ఎస్టిఎల్ వంటిల్లు వద్ద నుండి కుమారి ఫంక్షన్ హాలు వరకు 80 అడుగుల రోడ్డు విస్తరణ కు ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రత్నగిరి కోలనీ వద్ద ఉన్న థీం పార్క్ ను సందర్శించి పార్కులో మౌలిక వసతులైన వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, లైటింగ్ , తాగునీరు, వాచ్ మేన్ గది, మరుగుదొడ్లు, ఆఫీసు రూమ్ మొదలైనవి ఈ నెల ఆఖరకు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. చిన్నముషిరివాడ, సుజాతా నగర్ పరిసరాలలో పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని వెంటనే యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు నిర్వహించాలని

జోనల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజినీర్ రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజినీరు రమణ మూర్తి, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు విజయ్ కుమార్, డిసిపి పద్మజ, ఎసిపి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులకు ఏర్పాట్లు పూర్తి

విజయవాడ: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లను అధికారులు, పాలక మండలి సభ్యులు సమీక్షించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఇతర దేవాలయాల నుంచి సిబ్బందిని తీసుకొచ్చి ఇక్కడ వినియోగిస్తామని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. అంతేకాకుండా ఉత్సవాలు జరిగే 10 రోజుల్లో విధులు నిర్వర్తించేందుకు ఒప్పంద ప్రాతిపదికన మరికొంత మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. అన్నదాన భవనాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 15 నుంచి 23వ తేదీ వరకు దసరా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శన మివ్వనున్నారు.

అక్టోబర్ 15 - బాలా త్రిపురసుందరి
అక్టోబరు 16 - గాయత్రీ దేవి
అక్టోబరు 17 - అన్నపూర్ణ దేవి
అక్టోబరు 18 - మహాలక్ష్మి
అక్టోబరు 19 - మహాచండీ
అక్టోబరు 20 - సరస్వతి
అక్టోబరు 21 - లలితా త్రిపుర సుందరి
అక్టోబరు 22 - దుర్గాదేవి
అక్టోబరు 23 - మహిషాసుర మర్దిని, మధ్యాహ్నం నుంచి శ్రీ రాజరాజేశ్వరి

వీవీఐపీ దర్శనానికి ప్రత్యేక స్లాట్లు : ఈవో

ఉత్సవాల సమయంలో వినాయకుడి గుడి నుంచి క్యూలైన్లు ప్రారంభమవుతాయని ఈవో భ్రమరాంబ తెలిపారు. ఎప్పటిలాగే ఐదు క్యూ లైన్లు ఉంటాయని చెప్పారు. "కేశ ఖండనకు 600 మంది సిబ్బంది ఉంటారు. భక్తులు నిలిచే ప్రదేశాలను గుర్తించి షెడ్లు వేస్తున్నాం. జల్లు స్నానాలకు షవర్లు ఏర్పాటు చేస్తున్నాం. 10 ప్రసాదం కౌంటర్లు ఉంటాయి. మోడల్ గెస్ట్‌హౌస్, స్టేట్ గెస్ట్ హౌస్‌ల వద్ద కూడా ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. వీవీఐపీల దర్శనానికి స్లాట్లు కూడా నిర్ణయిస్తాం. ఉత్సవాల నిర్వహణకు రూ.7 కోట్లు కేటాయించాం. గతంలో లాగానే భక్తుల రద్దీ ఉంటుందని అనుకుంటున్నాం. దసరా ఉత్సవాలు జరిగిన 9 రోజులూ అంతరాలయ దర్శనం ఉండబోదు" అని భ్రమరాంబ మీడియాకు తెలిపారు.

# ప్రతి నియోజకవర్గంలోను పార్టీని బలోపేతం చేయాలి

**- అనుబంధ విభాగాలకు నగర అధ్యక్షుడు కోలా గురువులు పిలుపు**



విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఎండాడ, లా కాలేజీ రోడ్డు లో , శ్రీరామ్ పనోరమా హిల్స్ పక్కన్ ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని ప్రతి నియోజకవర్గం లోను పటిష్టం చేసేందుకు కృషి చేయాలని, జిల్లా స్థాయి, నియోజకవర్గం స్థాయి అనుబంధ విభాగాల కమిటీ లను సమన్వయం చేస్తూ పనిచేయాలని తెలిపారు.

రాబోయే అసంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా అంకిత భావం తో పనిచేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యాలయ పరిశీలకులు జి రవి రెడ్డి, పార్టీ అదనపు కార్యదర్శి ధామ సుబ్బా రావు , జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆళ్ళ శివగణేష్ (యువజన ) , ఆడ్డాల కృపా జ్యోతి ( మహిళా ) మాన్యాల శ్రీనివాస్ ( బి.సి) బోని శివ రామ కృష్ణ ( ఎస్.సి ) పెంట్ర అప్పన్న( ఎస్.టి ) కే.వి.బాబా ( మైనారిటీ ) నమ్మి లక్ష్మణరావు ( విద్యార్థి ) కలిధండి బంద్రీనాథ్ ( వై.యస్.ఆర్ ట్రేడ్ యూనియన్ ) వంకాయల మారుతీ ప్రసాద్ (వై.యస్.ఆర్ సేవధాల్) వానపల్లి ఈశ్వర్ రావు (వాణిజ్య ) దొడ్డి రామనాథ ( ప్రచార ) చిక్కా సత్యనారాయణ ( చేనేత ) లెంక రాంబాబు ( పంచాయతిరాజ్ ) బోండా ఉమామహేశ్వర రావు (ఐ.టి) కోరడ అప్పల స్వామి నాయుడు (వికలాంగుల) తదితరాలు పాల్గొన్నారు.

# 30 నుంచి ఏయూ తరగతులు ప్రారంభం

ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం బిటెక్,బిఆర్క్, ఎంటెక్, ఎంఆర్క్, ఎంసిఏ, ఎమ్మెస్సీ ప్రథమ సంవత్సరం తరగతులు ఈ నెల 30న ప్రారంభించనున్నారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులనుద్దేశించి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రసంగిస్తారు. అనంతరం తరగతులను లాంఛనంగా ప్రారంభిస్తారు. 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులు 30న ఉదయం 9 గంటలకు విద్యార్థులు, తల్లిదండ్రులు కన్వెన్షన్ సెంటర్‌కి చేరుకోవాలని ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు సూచించారు. విద్యార్థులు ఈ నెల 29న తమ విభాగాలకు వెళ్లి రిపోర్ట్ చేయాలని సూచించారు. సంబంధిత విభాగాధిపతులు విభాగానికి వచ్చే విద్యార్థులకు అవసరమైన సమాచారం అందించే ఏర్పాట్లు చేయాలని ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు ఆదేశాలు జారీ చేసారు.

ఉదయం 10 గంటల నుంచి విద్యార్థులు విభాగాలకు వెళ్లి రిపోర్ట్ చేయాలన్నారు. హాస్టల్స్ చీఫ్ వార్డెన్లు ఈ నెల 28 నుంచి విద్యార్థులకు వసతి సదుపాయాన్ని కల్పన చేయాలన్నారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చీఫ్ వార్డెన్లకు సూచించారు.

విద్యార్థులు ఈ నెల 28 నుంచి తమ హాస్టల్స్‌లో ప్రవేశాలు పొందవచ్చునన్నారు.

# ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే లక్ష్యం

**14వ వార్డులో గడపకు మన ప్రభుత్వంలో కె.కె రాజు**



సీతమ్మధార (విజయభాను న్యూస్): రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమంతో పాటు నాణ్యమైన పరిపాలన అందించడమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు సీతమ్మధార సచివాలయం 1086111 సీతమ్మదార ఏ.ఎస్.ఆర్ నగర్, క్షత్రియ కళ్యాణ మండపం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు, 14వ వార్డు కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు తో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగే విధంగా వివిధ సంక్షేమ ఫలాలు, నిజాయితీగా నిష్పక్షపాతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే కాకుండా మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, డైరెక్టర్ రాయుడు శ్రీను, నూకరాజు 14వ వార్డు నాయకులు సత్యనారాయణ, ప్రవీణ్ వర్మ, లింగేశ్వరరావు, సీనియర్ నాయకులు బోగవల్లి గోవింద్, షేఖ్ బాబ్జి, వెంకటేష్, అశోక్, రాము, నేపాల్ శ్రీను, సన్నీ, దుర్గా, నాయుడు, జీవీఎంసీ అధికారులు,సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com